
సూర్య
www.suryaa.com
ఆదివారం
9.9.2024



# ‘క్షణికావేశాలు - ఆత్మహత్యలు’

## ఛైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**బుడమేరు గండ్ల పూడ్చివేత పనులను కూటమి ప్రభుత్వం శరవేగంగా కొనసాగిస్తోంది. ఈ పనులను శనివారం అర్థరాత్రికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. కానీ అవి కాస్త ఆలస్యం అయ్యాయి. దీంతో పండగ పూట కూడా పనులను కోనసాగించి వాటిని పూర్తి చేశారని వార్తలు వస్తున్నాయి. ఇది వాస్తవమేనా సార్?**

**– ఎం రాజరాజేశ్వరి, గుంటూరు**

నిజమే రాజేశ్వరి గారూ.... బుడమేరుకు మూడు గండ్లు పడగా శుక్రవారం రాత్రికి రెండు గండ్లను పూర్తిగా పూడ్చివేయడం జరిగింది. దీంతో దిగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఆగింది. అంతకుముందే మంత్రి నారా లోకేష్ అక్కడికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు కూడా అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నారు. అధికారులను కూడా పూడ్చివేత పనులకు సంబంధించి అప్‌డేట్స్ అడిగి తెలుసుకుంటున్నారు. అంతేకాకుండా పూడ్చివేత పనులను పటిష్టంగా చేయాలని, పనులు పూర్తి చేశాం అనిపించుకోవాలని పనిచేయొద్దని మంత్రులు అధికారులకు ఆదేశాలిచ్చారు. అంతేకాకుండా భవిష్యత్తులో వచ్చే విపత్తులను కూడా దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణపై సమగ్ర రిపోర్ట్‌ను కూడా కోరినట్లు సమాచారం.బుడమేరు గండ్ల పూడ్చివేత పనులను అధికారులు అంతా యుద్ధప్రాతిపదికన చేశారు. ఉధృతంగా వరద ప్రవహిస్తుండగానే రెండు గండ్లను పూడ్చివేశారు. భారీ వర్షాలతో 60,000 క్యూసెక్కుల వరద నీరు బుడమేరుకు వచ్చి చేరింది. దీంతో బుడమేరుకు పలు చోట్ల గండ్ల పడ్డాయి. వాటిని వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు. ఈ గండ్లను పూడ్చడానికి ఒకవైపు ఏజెన్సీలు, మరోవైపు ఆర్మీ జవాన్లు కలిసి ఈ గండ్లను పూడ్చేశారు. చెన్నైకు చెందిన ఆరవ బెటాలియన్, సికింద్రాబాద్‌కు చెందిన రెజిమెంటర్ బెటాలియన్ జవాన్లు 120 మందికిపైగా బుడమేరు గండ్ల పూడ్చివేత పనుల్లో పాల్గొంటున్నారు. బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు పూర్తిచేసిన వారందరికీ సెఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పండగ పూట కూడా పనిచేసిన వారి అంకితభావాన్ని కొనియాడారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అందిస్తున్న సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించి అవిశ్రాంతంగా పనిచేస్తున్న వారిని ఆయన అభినందించారు.“వరద బాధితుల కష్టాలను, వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పండగ పూట కూడా అందర ా అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం. నిత్యావసరాల పంపిణీ, పారిశుధ్య పనులు కొనసాగు తూనే ఉన్నాయి. వరద బాధితులకు త్వరితగతిన రిలీఫ్ ఇచ్చేలా పండగ రోజున కూడా పనిచేయాలని కోరాను. కోరిన వెంటనే ప్రతి ఒక్కరూ నిశ్వంకోంచంగా అంగీకరిం చారు. రేపు సాయంత్రానికి అన్ని వీధుల్లో వరద నీరు తగ్గిపోతుంది. బాధితులకు నిత్యావసరాల పంపిణీ కూడా శరవేగంగా జరుగుతోంది. భవిష్యత్తులో కూడా నీళు రాకుండా పిటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు అందిస్తున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ప్రతి ఒక్కరికీ సరుకుల కిట్‌ను అందించాలి. ఇళ్లలో జరిగిన నష్టంపై ఎన్యుమరేషన్ కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి” అని ఆదేశించారు. ఇది వాస్తవం.


**తొందరలోనే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కి చట్టబద్ధత రాబోతోంది. హైడ్రా వ్యవస్థను ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఏర్పాటుచేసింది. అయితే దీనికి చట్టబద్ధత కల్పించకపోతే భవిష్యత్తులో చాలా సమస్యలు వచ్చే అవకాశముంది. అందుకనే ప్రభుత్వం వీలైనంత తొందరలోనే హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తు ఆర్డినెన్సును జారీచేయబోతున్నట్లు సమాచారం వినిపిస్తోంది. నిజమేనా?**

**– కల్లూరు విజయానంద చక్రవర్తి, హైదరాబాద్**

నిజమే విజయానంద్‌గారు. హైడ్రా విషయంలో రేవంత్ సర్కార్ న్యాయశాఖ ఆర్డినెన్స్ జారీ విషయంలో అవసరమైన కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ముసాయిదా ఫైనల్ అయి పోయినట్లు సమాచారం. ఆ ముసాయిదాను న్యాయనిపుణులు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం ఏదైనా వ్యవస్థను ఏర్పాటుచేయాలంటే దానికి చట్టబద్ధత అవసరం. లేకపోతే ఎవరైనా కోర్టుకు వెళితే ఆ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతుంది. ఈ విషయం తెలుసుకాబట్టే రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా ఏర్పాటుకు వీలైనంత తొందరలోనే ఆర్డినెన్స్ జారీచేయబోతోంది. తర్వాత జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఆర్డినెన్సుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందబోతోంది. ఆబిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపగానే హైడ్రాకు చట్టబద్ధత వస్తుంది. ఇందులో భాగంగానే ఎలాగంటే హైడ్రాను మూడు జోన్లుగా ప్రభుత్వం విభజించబోతోంది. అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధికి మాత్రమే పరిమితమైన హైడ్రాను హెచ్ఎండీఏ మొత్తానికి విస్తరించబోతోంది. ఎప్పుడైతే పరిధి పెరుగుతుందో దానికి తగ్గట్లే సిబ్బందిని కూడా పెంచకతప్పదు. అందుకనే మూడు జోన్లకు ముగ్గురు ఎస్పీస్థాయి అధికారులను నియమించబోతోంది. ఈ ముగ్గురు అధికారులపైనా చీఫ్ కమీషనర్ గా ప్రస్తుత కమీషనర్ ఏవీ రంగనాధే కంటిన్యు అవుతారు. హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ ను సెంట్రల్ జోన్ గాను, సైబరాబాద్ జోనును నార్త్ జోన్ గాను, రాచకొండ కమీషనరేటును సౌత్ జోనుగా ఏర్పాటు చేయబోతోంది. వీటికి జోనల్ అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందికి కూడా నియమించబోతోంది. ఇపుడు హైడ్రాలో ఉన్న 259 మంది సిబ్బందిని మరింతగా పెంచాలని ప్రభుత్వం డిసైడ్ అయ్యింది.

# వంద చిత్రాల ఉత్తమ ఛాయా గ్రాహకుడు వి .ఎస్. ఆర్. స్వామి

## లెజెండ్



వి.ఎస్.ఆర్. స్వామి కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, వలివర్తిపాడు గ్రామంలో జూలై 15 1935 న జన్మించాడు. ఇతనికి చిన్నప్పటి నుండి ఫోటోగ్రఫీపైన మక్కువ ఎక్కువ. ఇతడు తన గురువైన సి.నాగేశ్వరరావు వద్ద ఫొటోగ్రఫీలో మెళకువలు నేర్చుకున్నాడు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్లు అయిన రవికాంత్ మెగా, ఎస్.శంకర్ ల దగ్గర పనిచేశాడు. వీరాభిమన్యు, బందిపోటు చిత్రాలకు కెమెరా ఆపరేటర్‌గా పనిచేశాడు. కృష్ణ నటించిన అసాధ్యుడు చిత్రంతో మొదటి సారిగా ఛాయాగ్రాహకుడయ్యాడు. సినిమాటోగ్రఫీలో ఎన్నో ప్రయోగాలు చేశాడు. తెలుగులో అగ్రనటుల చిత్రాలకు ఎక్కువగా ఛాయాగ్రాహకుడిగా పనిచేసింది ఇతనే. 1986లో నిర్మింపబడిన తొలి తెలుగు 70 ఎం.ఎం. సినిమా సింహాసనంకు ఇతడే ఛాయాగ్రాహకుడు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్లు ఎం.వి.రఘు, ఎస్. గోపాలరెడ్డి, రాం ప్రసాద్ లు ఇతని శిష్యులే.

**వెండితెరపై అద్భుతాలు :** మోసగాళ్ళకు మోసగాడు సినిమా క్లైమాక్స్ తీస్తున్నారు. హీరో కృష్ణ, విలన్ని గట్టిగా గూబమీద కొట్టాలి. ఆ దెబ్బకి అతనికి లోకమంతా గిర్రున తిరిగే ఎఫెక్టు రావాలి. ఈ నన్నివేశం ఎలా తీయాలి?. అందరూ టెన్షన్ పడుతున్నారు గానీ, కెమెరామన్ మాత్రం తాపీగా ఆలోచిసూ కూర్చున్నారు. కాసేపటి తర్వాత లారీ టైర్ తెమ్మని పురమాయించారు. దాన్ని తాడుతో వేలాడదీశారు. “ఈ లారీటైర్తో ఈయనగారు ఏం చేస్తారా” అని యూనిట్ అంతా వళ్లంతా కళ్ళు చేసు కుని మరీ చూస్తుంటే, ఆ కెమెరామన్ తన కెమెరాతో సహా ఆ లారీటైర్లో కూర్చుని దాన్ని గిర్రున తిప్పమని ఆదేశించారు. అలా టైర్లో గిర్రున తిరుగుతూ ఆ సీన్ షూట్ చేశారు. ఆ కాలంలో యిప్పటిలా క్రేనులూ, గ్రాఫిక్సూ లేనప్పటికీ కేవలం తన బుర్రతోనే కెమెరా కు పని చెప్పి వెండితెరపై వండర్స్ చేశారు. ఆయన ఛాయాగ్రహణ శాఖలో పూనా ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ నుంచి వచ్చిన తొలి బృందంలో ఒకరు. రవికాంత్ నగాయిచ్ లాంటి మహామహుల దగ్గర శిష్య రికం చేసిన స్వామి అసాధ్యుడు(1985)తో కెమెరామన్ గా మారారు. తెలుగు సినిమాని సాంకేతికంగా కీలక మైన మలుపు తిప్పిన ఆయన. కలర్, సినిమా స్కోప్, 70 ఎం.ఎం. వంటి ప్రక్రియల్లో తొలినాళ్లలోనే ప్రయో గాలకు శ్రీకారం చుట్టారు. 250 పైగా సినిమాలకు ఛాయాగ్రహణం సమకూర్చారు. మలయాళం మినహా దాదాపు అన్ని భాషల్లోనూ చక్రం (కెమెరా) తిప్పారు. ఆయన ఖాతాలో ఎన్నో విలువైన చిత్రాలు ఉన్నాయి. హిందీలో ‘మహా శక్తిమాన్’ అనే త్రీడీ చిత్రం, తెలుగులో ఆపద్బాంధవులు చిత్రాలకు దర్శకత్వం వహించారు. అలాగే ఎదురీత, కలియుగ స్త్రీ అనే సినిమాలను నిర్మించారు. నేటి ప్రసిద్ధ ఛాయాగ్రాహకులు ఎస్.గోపా ల్రెడ్డి, ఎమ్వీ రఘు, శరత్, తదితరులు ఈయన దగ్గర శిష్యరికం చేసిన వారే. కెమెరామన్ గా ఆయన చివరి చిత్రం ప్రభాస్ నటించిన ‘అడవి రాముడు’.

**పురస్కారాలు :** 1987లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా విశ్వనాధ నాయకుడు చిత్రానికి తామ్ర నంది పురస్కారం.

**మరణం :** నాలుగు దశాబ్దాల పాటు ఛాయాగ్రాహకుడిగా సుదీర్ఘ ప్రయాణం చేసి, ఎన్నో అజరామరమైన చిత్రాలకు తన కెమెరాతో నగిషీలద్దిన మేటి కెమెరామన్ వీయస్ఆర్ స్వామి 2008,నవంబరు 11న మచిలీపట్నంలో గుండెపోటుతో మరణించాడు. మరణించే సమయానికి అతని వయసు 70 సంవత్సరాలు.



## నవ కవిత్వం


### ఎదిరించిన ప్రజాకవి...



నిత్య చైతన్యాన్ని రగిలించిన రవి
బ్రతుకంతా పోరాడిన ప్రజాకవి
కాళోజి అంటేనే ప్రశ్నించే తత్వం
కవిత్వంలో ఆయన కన్నీటి
జలపాతం
ప్రజల గొడవనే తన గొడవగా
తెలంగాణ గుండెల మీద
ఉద్యమాల జెండగా ఎగిరేను
చరితకు విత్తనమై మొలకెత్తేను
ప్రజావాళికి రక్షణగా గొడుగై తీరేను
ఆపదొస్తే  కరిగి కన్నీరయిండు
కోపమొస్తే బిగించి పిడికిలయ్యేను
భాష పట్ల బాధపడ్డోడు
తెలంగాణ యాసకు జీవం పోసిండు
కాళోజీ అంటే ఒక ఫినామినన్
పాలకుల గుండెల్లో నిద్రించిన
మరో ఫిరంగి
కాళోజీ అంటే సాక్షిభూతుడు కాదు
సాక్షాత్తు మానవుడు
ఆయనొక రస్సెల్
మరో ఖలీల్ జిబ్రాన్
అన్నింటికి మించి విశ్వ మానవుడు

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**:9441561655**

## లేఖలు


సూర్య ఆదివారం
1.9.2024
ఉపాధ్యాయుల ఉన్నత శిఖరం
సర్వేపల్లి

**ముఖచిత్ర కథనం బాగుంది** టీచర్స్‌డే ప్రాముఖ్యత వివరణాత్మకంగా తెలియజేసిన రచయిత ప్రసాదరావుగారికి ధన్యవాదాలు ఇలాంంటి మరిన్ని వ్యాసాలు ప్రచురించాలి  అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నాము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.


**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు


**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**


## కాళోజీ



కాళోజీ అంటే పేదల పెన్నిధి
కాళోజీ అంటే బడుగు, బలహీన
వర్గాల ఆశాజ్యోతి
కాళోజీ అంటే ధిక్కార స్వరం
కాళోజీ అంటే తెలంగాణ భాష,
యాస
కాళోజీ అంటే ప్రజల గొంతుక
బడి పలుకుల భాష వద్దని
పలుకు బడుల భాష కావాలని
ఓటు వేసినప్పుడు ఉండాలి బుద్ధి
ఏ పార్టీ వాడో  కాదు
ఏ పాటి వాడో చూడమని
గెలిచిన తరువాత కాదు
గెలవక ముందు ఏమి చేసాడో
చూడమని
ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళకు
కదలిక అని
ప్రజల గొడవను తన గొడవగా
నా గొడవ పేరుతో కవిత్వమై
కదిలించిన కాలభైరవుడు
తెలంగాణ సంస్కృతి,
సంప్రదాయాలను ప్రపంచానికి
పరిచయం చేసిన సాదాసీదా కన్పించే
మేధావి
తాను నమ్మిన సిద్ధాంతం కోసం
తాను నమ్మిన ఆశయాల కోసం,
ఆదర్శాల కోసం, లక్ష్యాల కోసం
ఎంతటి వారినైనా ఖాతరు చేయని
ధైర్యవంతుడు
ఎంతో మంది స్నేహితులు
పెద్ద పెద్ద హోదాల్లో ఉన్నా
ఎలాంటి పైరవీలు, రికమండేషన్ లు
చేయని నిఖార్సయిన తెలంగాణ వాది
నాది తెలంగాణ
తెలంగాణ తల్లి దాస్య సృంఖలాలలో
బంధించబడిందని
కవిగా, రాజకీయ నాయకుడిగా,
రచయితగా, పౌరహక్కుల నేతగా
ఉద్యమాలు, పోరాటాలు చేసిన
బహుముఖ ప్రజ్ఞాశాలి
కాళోజీ గురించి తలచుకోవడం కన్నా
తెలుసుకోవడం మిన్నా

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,**
**9290826988**








సూర్య బుడత

బాలల కథ



# అపాయం లో ఉపాయం

రామయ్య వ్యాపార నిమిత్తం దేశాటనకు బయలుదేరాడు. మొదట తోటి వ్యాపారులతో కలిసి ప్రయాణం చేశాడు. అయితే కొంత దూరం తర్వాత వారితో విడిపోవాల్సి వచ్చింది. కొండగట్టు మలుపు దగ్గరికి వచ్చాడు. ఆ దారిలో ఒంటరిగా వెళ్లడం ప్రమాదకరమని తెలుసు. కానీ వేరే దారి లేదు. కొండ పక్కనే చెరువు గట్టున చెట్టుకింద కాసేపు విశ్రాంతిగా కూర్చున్నాడు.



హటాత్తుగా ఒక వ్యక్తి చేతిలో పదునైన కత్తితో ఎదురుగా వచ్చాడు." నీ దగ్గరున్న ధనం తీసి ఇవ్వు లేదంటే ప్రాణాలు పోతాయి" అని బెదిరించాడు. ఆ దొంగ రామయ్య కంటే శారీరకంగా తక్కువ పరిమాణం లో ఉన్నాడు. కానీ అతని చేతిలో ఉన్న కత్తిని చూసి రామయ్య జంకాడు. అంతేకాదు ఆ వ్యక్తి ఆకలితో ఉన్నాడని కూడా గ్రహించాడు.తన దగ్గరున్న మూట తీసి ఆ దొంగ ముందు ఉంచాడు.

"డబ్బు తీసుకుందువు కానీ లే. ముందు కాస్త ఎంగిలి పడు.ఆకలితో ఉన్నట్లున్నావ్" అన్నాడు నవ్వుతూ రామయ్య.

ఆ దొంగ అనుమానంగా చూశాడు.

" సందేహించకు. నేను తిన్న తర్వాతే తిను" అంటూ ముందు తను కాస్త తిన్నాడు. ఆ తరువాత దొంగ కూడా అనుమానం వీడి అన్నం తినడం మొదలుపెట్టాడు. తరువాత మూటలోంచి జామపండ్లను బయటికి తీశాడు. రామయ్య "కాస్త గట్టిగా ఉన్నాయి. ఆ కత్తి ఇలా ఇవ్వు "అంటూ చనువుగా అతని పక్కనున్న కత్తి తీసుకుని జామపండ్లను కోశాడు. ఇంతలో దొంగ అన్నం తిని పైకి లేచాడు. పక్కకు వెళ్లి చేతిని కడుక్కున్నాడు. ఈలోపు రామయ్య. కోసిన జామపండ్లను తింటూ దొంగకు కూడా ఇచ్చాడు. దొంగ అడ్డంగా తలూపుతూ "జామపండ్లూ వద్దు ఏమీ వద్దుడబ్బు మూట ఇస్తే నే వెళ్లిపోతాన"న్నాడు.

"ఓరి బుర్ర తక్కువ వెధవా! ఇంకా నీకు ఆశ ఉందా?" అడిగాడు నవ్వుతూ రామయ్య.

దొంగకు అర్థం కాలేదు. ఇవ్వకపోతే చంపేస్తానన్నాడు దొంగ.


"ఎలా?" చిలిపిగా ప్రశ్నించాడు రామయ్య.


దొంగ కోపంగాకత్తి కోసం వెదికాడు.కనిపించలేదు.


"కత్తి కోసమేనా వెదుకుతున్నావు. అది అక్కడుంది" అంటూ చెరువు వైపు చూపించాడు.

దొంగకు అర్థమైంది. తనని ఏమార్చి కత్తిని చెరువులో పారేశాడన్నమాట.రామయ్యతో తలపడాలంటే తన బలం చాలదు.చేసేది లేక అక్కడినుంచి జారుకున్నాడు.

– పల్లా వెంకట రామారావు
9949043019.










[illegible]

[illegible]

ఎలుక తోలు ఎంతసేపు ఉతికినప్పటికీ అది తెలుపుగా మారదు. కర్రతో చేసిన బొమ్మ ఎంత కొట్టినప్పటికీ మాట్లడదు.

# స్వాతంత్ర్యోద్యమంలో చవితి..చారిత్రక ఉత్సవాలు

దేశవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు.. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ అత్యంత సంతోషంగా నిర్వహించుకునే పండుగ గణేశ్ చతుర్థి. ఈ పండుగను భిన్న మత, కుల, జాతి, ప్రాంత వర్గ ప్రజలు అత్యంత ఆనందంగా నిర్వహించుకుంటారు. 'భిన్నత్వంలో ఏకత్వం భారత వారసత్వం' అని చాటి చెప్పేలా ఈ పండుగను ప్రతీ ఒక్కరు సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ వినాయక చవితికి ఉన్న చారిత్రక నేపథ్యమేంటి? అనేది నేటి యువతకు పూర్తిగా తెలియదు. కేవలం సంబురాలు నిర్వహించుకునేందుకు వచ్చే సాంస్కృతిక వారసత్వ పండుగ గణేశ్ చతుర్థి అని అనుకుంటారు. కానీ, ఈ ఫెస్టివల్‌కు ఘనమైన హిస్టరీ ఉందండోయ్..అదేంటో తెలుసుకుందాం.



### రౌలత్ చట్టం అమలులో ఉన్న నాడే 'గణేశ్' ఉత్సవాలు

స్వాత్రంత్ర్యోద్యమ కాలంలో ఆనాటి బ్రిటీష్ గవర్నర్ జనరల్ భారతీయుల వాక్ స్వాతంత్ర్యాన్ని హరించేసిన సందర్భమది. అప్పుడు సభలు, సమావేశాలకూ అనుమతుల్లేవ్. కఠినమైన నియమ నిబంధనలు బ్రిటీష్ పాలకులు విధించారు. ఈ క్రమంలోనే జలియన్ వాలా బాగ్ లో సమావేశమైన భారతీయులను కాల్చి చంపేశారు. ఈ క్రమంలోనే రౌలత్ చట్టం తీసుకొచ్చారు. అలాంటి సమయంలో స్వాతంత్ర్యోద్యమ నాయకులు బాల గంగాధర తిలక్ 'మేము గణేశ్ ఉత్సవాలు, ఛత్రపతి శివాజీ మహరాజ్ ఉత్సవాలు నిర్వహించుకుంటాం' అని పేర్కొంటూ నాటి బ్రిటీ ష్ సర్కార్‌కు దరఖాస్తు చేసుకుని అనుమతి పొందారు. అలా పర్మిషన్ పొందడం వెనుక తిలక్‌కు ఉన్న ఉద్దేశాన్ని బ్రిటీష్ పాలకులు కనిపెట్టలేకపోయారు. పాలకుల పర్మిషన్‌తో వినాయక చవితి ఉత్సవాలకు జనం భారీగా పోగవడం జరిగింది. ఆ సందర్భంలో ప్రజల్లో స్వాతంత్ర్యోద్యమ కాంక్షను బలోపేతం చేసే విధంగా ప్రేరేపించారు తిలక్. అలా గణేశ్ మండపాలలో ప్రజలను చైతన్యపరచడంతో పాటు స్వాతంత్ర్యం కోసం ఏం చేయాలి? ఏం చేస్తే స్వాతంత్ర్యం సిద్ధిస్తుంది? అనే దిశగా చర్చలు జరిపేవారు. నాయకులు, ప్రజలు ఎలా కలిసికట్టుగా ముందుకు సాగాలి? అనే అంశాలపై వినాయక విగ్రహ మండపాల వద్ద చర్చించుకునేవారు. అలా దేశ ప్రజల్లో సమిష్టితత్వాన్ని, సంఘటిత తత్వాన్ని పెంపొందించే దిశగా వినాయక చవితి పర్వదినాలు చరిత్రలో నిలిచిపోయింది. అలా ప్రారంభమైన 'గణపతి బప్పా మోరియా' ఉత్సవాలు నేటికీ వైభవోపేతంగా, దేదీప్యమానంగా కొనసాగుతున్నాయి. నిజానికి ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా జనంలో సంతోషం కలుగుతోంది. కానీ, పోటీ పడి మరీ భారీ విగ్రహాలు ప్రతి చోట పెట్టడం సబబేనా? అనేది ప్రజలు, నాయకులు ఆలోచన చేయాలి.

అందరూ కలిసి ఒకే చోట ఆనందంగా వేడుకలు జరుపుకునే విధంగా నిర్వహణ ఉంటే బాగుంటుందా? అనేది పరిశీలించాలి. ప్రభుత్వం సైతం ఈ దిశగా ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించాలి. ఎందుకంటే శృతి మీరిన శబ్ధ, వాయు, పర్యావరణ కాలుష్యం వల్ల భవిష్యత్ తరాలకు మాత్రమే కాదు ప్రస్తుత మానవ జాతికి మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. దాంతో పాటు అన్ని చోట్ల పర్యావరణానికి హాని కలిగించబోని 'మట్టి విగ్రహాలు' ప్రతిష్టించేలా ప్రభుత్వం చొరవ చూపితే బాగుంటుందని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేసి సమాజంలో చైతన్యం నింపాలని కోరుతున్నారు.

పర్యావరణానికి నష్టం చేకూర్చే పీవోపీ(ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్) విగ్రహాలను ప్రతిష్టించడం పట్ల పర్యావరణవేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ గల్లీలో పీవోపీతో తయారు చేసిన గణేశ్ ప్రతిమలను ప్రతిష్టించడం వల్ల ఎన్విరాన్‌మెంట్‌కు తీరని నష్టం కలుగుతుందని వివరిస్తున్నారు. రాష్ట్ర హైకోర్టు రాష్ట్రరాజధాని హైదరాబాద్ నగరంలో పీవోపీ విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేయొద్దని చెప్పిందని గుర్తు చేస్తున్నారు. పీవోపీలో వాడే రసాయనాల వల్ల ప్రకృతికి ప్రమాదం పొంచి ఉన్నదని హెచ్చరిస్తున్నారు.

పీవోపీ విగ్రహాల తయారీలో వాడే మూలకాలు మెగ్నీషియం, పాస్ఫరస్, డైహైడ్రేట్స్, జిప్సమ్, కాల్షియం సల్ఫేట్ వంటి వాటిని బాగా వేడి చేయగా, వచ్చే మిశ్రమమే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్. కాగా, దీనిని విగ్రహ నమూనాకు అనుగుణంగా తయారు చేస్తారు. ఇక వీటిని ఆకర్షణీయంగా మార్చే క్రమంలో వాడే ప్రమాదకరమైన రంగులు క్రోమియం, ఆర్సినిక్, కర్బనం వంటి మూలకాలతో రెడీ చేస్తారు. వీటిని నీటి కొలనులలో, చెరువులలో నిమజ్జనం చేయగా వెంటనే అవి కరగవు. తొందరగా ఇవి కరగకపోగా నీటిని కలుషితం చేసేందుకు అవసరమైన రసాయన

చర్యలు జరుపుతాయి. ఫలితంగా నీటిలో లోహాల సాంద్రత పెరిగి, నీటి జీవులైన చేపలు, ఇతర చిన్న చిన్న ప్రాణుల ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుంది. అలా పర్యావరణ సమతుల్య చక్రం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతాయి. దాంతో పాటు పీవోపీ విగ్రహాలు కరిగిన తర్వాత అవి నీటి అడుగు భాగంలో పొరలా ఏర్పడుతాయి. ఈ పొర నీటిని భూమిలోనికి ఇంకనివ్వదు. ఫలితంగా భూగర్భజలాలు అడుగంటిపోయే తీవ్ర ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం ప్రజల దృష్టిలో ఉండేలా చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణ వేత్తలు, బుద్ధిజీవులు కోరుతున్నారు.

### పీవోపీ విగ్రహాల వాడకం రాజ్యాంగ ధిక్కరణే!

భారత రాజ్యాంగం అధికరణ 51-ఏ(జీ) ప్రకారం పర్యావరణ రక్షణ, అభివృద్ధి, సహజ వనరులు అడవి, నదులు, చెరువులు, కుంటలు రక్షించుకోవడం, వన్యప్రాణుల పట్ల కనికరం కలిగి ఉండటం భారత పౌరుల ప్రాథమిక విధి. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సూచన మేరకు భారత ప్రభుత్వం ఈ విషయాలపై చట్టం కూడా చేసింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం ప్రకృతికి ఎవరూ హాని కలిగించకూడదు. ప్రకృతికి హాని కలిగించే వారిపైన ప్రభుత్వాలుకట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. కానీ, ప్రభుత్వాలు ఆ దిశగా అంతగా పని చేస్తున్నాయా? అనే ప్రశ్నకు సమాధానం 'లేదు' అనే వస్తోంది. మట్టి విగ్రహాల వల్ల కలిగే లాభాలపై ప్రచారం చేయడంతో పాటు పీవోపీ విగ్రహాల వల్ల కలిగే నష్టాలను ప్రభుత్వం ప్రచారం చేస్తే జనంలో అవగాహన వస్తుంది. కానీ, కేంద్ర, రాష్ట్రసర్కారు అంతగా దృష్టి సారించడం లేదు. ఇక ఈ పీవోపీ విగ్రహాల తయారీకి ఆదిలోనే అడ్డుకట్ట వేస్తే బాగుంటుందన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించాలి. వారికి ఇతర ప్రత్యామ్నాయ ఉపాధిని చూపి పీవోపీ విగ్రహాల తయారీని నేరంగా ప్రకటించాలి. దాంతో పాటు అమ్మక దశలోనే పీవోపీ విగ్రహాలను అడ్డుకోవాలి. తద్వారా మాత్రమే పీవోపీ విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాల ప్రతిష్ట జరుగుతుందని పర్యావరణ వేత్తలు వివరిస్తున్నారు. ఇక 'మట్టి' విగ్రహాలను సైతం కావాల్సినంత ఎత్తులో భారీగా తయారు చేసుకోవచ్చు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన బంక, నల్లరేగడి, ఎర్రమట్టితో తయారు చేసిన విగ్రహాల వల్ల ఎలాంటి నష్టం ఉండకపోగా మేలు మాత్రమే జరుగుతుందని చెప్తున్నారు నిపుణులు. మట్టి విగ్రహాలను చెరువులు లేదా కుంటలలో నిమజ్జనం చేయడం ద్వారా త్వరగా కరిగిపోవడంతో పాటు నేల మరింత సారవంతమవుతుంది. ఫలితంగా భూగర్భజలాల్లోకి ఊటలు పెరిగే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ చెరువుల్లో ఎండాకాలంలో మట్టిని తీసుకుని తమ పొలాల్లో పోసుకున్నట్లయితే రైతులకు ఇంకా మేలు జరుగుతుంది. సారవంతమైన నేల వల్ల పంటలు మరింతగా పండే అవకాశాలుంటాయి. ఇందుకు ప్రభుత్వం చొరవ చూపి ప్రజల్లో ఈ విషయాల పట్ల చైతన్యం నింపడంతో పాటు పౌర సమాజం, యువత 'మట్టి విగ్రహాల వాడకంతో పర్యావరణానికి కలిగే లాభాల' గురించి విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రతీ ఒక్క రు కృషి చేయాలని కోరుతున్నా.

**– అంబీర్ శ్రీకాంత్,**
**సెల్:81859 68059.**

## మ్యూజిక్ లైసెన్సింగ్ అథారిటీని ధృవీకరించిన బాంబే

### చారిత్రాత్మక న్యాయ పోరాటంలో సంచలన విజయం సాధించిన పీపీఎల్

మ్యూజిక్ లైసెన్సింగ్ విషయంలో దిగ్గజ కంపెనీలు అయినటువంటి ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (PPL) మరియు నోవెక్స్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (Novex) అధికారాలను సమర్ధిస్తూ.. సంచలన తీర్పుని వెలువరించింది బాంబే హైకోర్టు. కాపీరైట్ యజమానులుగా లైసెన్స్‌లను జారీ చేసేందుకు మరియు కాపీరైట్ సొసైటీలుగా నమోదు చేయడాన్ని కోర్టు సమర్థించింది. జనవరి 24, 2024న వెలువడిన ఈ సంచలన తీర్పు... సౌండ్ రికార్డింగ్‌లకు లైసెన్స్ ఇవ్వడానికి యజమాని హక్కుల పరిధికి సంబంధించిన సుదీర్ఘ చర్చను విజయవంతంగా ముగించింది. "ఈ న్యాయ పోరాటంలో ఈ విజయం పీపీఎల్ కు మాత్రమే కాదు. మొత్తం సంగీత పరిశ్రమకు సంబంధించిన విజయం. బాంబే హైకోర్టు యొక్క తీర్పు కాపీరైట్ యజమానులు మరియు ప్రత్యేక లైసెన్సుల హక్కులను కాపాడేందుకు ఉపయోగపడుతుంది. కాపీరైట్ చట్టాలను ఉల్లంఘించకుండా అలాగే ఎవరు పడితే వారు కాపీరైట్ మ్యూజిక్ ను వాడుకోకుండా పీపీఎల్ కు మరింత అధికారాలను అందిస్తుంది. ఇది ఒరిజినల్ మ్యూజిక్ లేబుల్ విలువను, అలాగే వారు కష్టపడి సంపాదించిన సొమ్ములో ఏర్పాటు చేసిన పెట్టుబడులను కాపాడుతుంది. ఈ విజయం సంగీత పరిశ్రమ యొక్క విజయం. దీనిద్వారా క్రియేటివ్ కాన్సెప్ట్ లు గౌరవించబడతాయి మరియు సంరక్షించబడతాయి. అంతేకాకుండా రాబోయే రోజుల్లో కళాకారులు వారు అందించిన సంగీతానికి తగ్గ ఫలితాన్ని పొందుతారు మరియు వారి సంగీతం కూడా పరిరక్షించబడుతుంది అని అన్నారు పీపీఎల్ ఎండీ మరియు సీఈఓ అయినటువంటి జీబీ ఆఈర్.

1941లో ఏర్పాటు చేయబడిన పీపీఎల్... సోషల్, ఫర్జీ కేఫ్ మరియు ఆలివ్ బార్ %ఃఁ% కిచెన్ వంటి ప్రముఖ పేర్లతో సహా 200కి పైగా సంస్థలకు వ్యతిరేకంగా బహుళ సూట్‌లలో సంచలన విజయాలు సాధించింది. తాజాగా వెలువడిన కోర్టు తీర్పు... మ్యూజిక్ పరిశ్రమలో కాపీరైట్ డైనమిక్స్‌లో ఒక అద్భుతమైన మార్పునకు శ్రీకారం చుడుతుంది. రాబోయే రోజుల్లో సంగీత పరిశ్రమకు ఉన్నటువంటి చాలా చిక్కులను ఇది తొలగిస్తుంది. ఓనర్ మరియు ఎక్స్ క్లూజివ్ లైసెన్సీదారుగా పీపీఎల్ యొక్క స్టేటస్ ను గుర్తిచండం, సెక్షన్ 30 ప్రకారం లైసెన్స్‌లను మంజూరు చేసే అధికారం, అసైన్‌మెంట్ డీడ్‌లు మరియు ప్రత్యేక లైసెన్స్ ఒప్పందాలను ధృవీకరించడం వంటివి కోర్టు వెలువరించిన కీలక ఉత్తర్వులలో ఉన్నాయి. ఈ తీర్పు ద్వారా సెక్షన్ 33(1) అనేది యజమాని హక్కులపై పరిమితిగా కాకుండా వాటిని రక్షించే సాధనంగా ఉపయోగపడుతుంది. ఈ చట్టపరమైన విజయం ద్వారా ఆదిత్య మ్యూజిక్, లహరి మ్యూజిక్, సోనీ మ్యూజిక్, సిరీస్ వంటి ప్రఖ్యాత మ్యూజిక్ కంపెనీల యొక్క 70 లక్షల కంటే ఎక్కువ పాటలను కలిగి ఉన్న తమ విస్తారమైన కేటలాగ్‌ను అనధికారికంగా ఉపయోగించకుండా, ఉల్లంఘనలను నిరోధించడం మరియు నివారణలు కోరడం వంటి లైసెన్సింగ్ కార్యకలాపాలను ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించడానికి పీపీఎల్ కు అధికారం కల్పించినట్లు అయ్యింది. ఈ తీర్పు పీపీఎల్ యొక్క చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలకు ఒక అద్భుతమైన స్పష్టతను తీసుకురావడమే కాకుండా భారతీయ కాపీరైట్ రంగంలో ఒక ముఖ్యమైన బెంచ్ మార్కుగా కూడా ఉండిపోతుంది. కాపీరైట్ సొసైటీ నిబంధనల ప్రకారం.. ఇది ఓనర్ యొక్క యొక్క హక్కులను కాపాడటానికి అమలు చేయబడిందని, వాటిని తగ్గించడానికి లేదా తగ్గించడానికి కాదు అనే భావనను ఇది బలపరుస్తుంది. ఈ విజయం కళాకారుల హక్కుల సంరక్షకునిగా పీపీఎల్ యొక్క స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది. అంతేకాకుండా భారతదేశంలో కాపీరైట్ చట్టం యొక్క విధానంలో ఒక సరికొత్త ఘట్టాన్ని ఆవిష్కరిస్తుంది.

## ఈ వారం కథ

# పుట్టింటి గౌరవం

లహరి చిన్న పిల్లేం కాదు. తనకు అంతా తెలుసు , తను ఏం చేస్తోందో? ఎందుకు చేయబోతోందో ?అన్ని ఆమెకు తెలుసు. ఎవరెన్ని మాటలు చెప్పినా వాటిని విని మంచి చెడ్డలు గ్రహించే అవగాహన ఉంది . అందుకనే అన్నిట్లో నెగ్గుకు రాగల శక్తి తన సొంతం.

లహరికి పెళ్ళై దాదాపు అయిదు సంవత్సరాలు అవుతోంది. బాగా మంచి సంబంధం కావాలని వెతికి వెతికి సంబంధాన్ని కుదిర్చారు పెద్దలు. వాళ్ళు చూసిన దాన్ని ఆమె ఏనాడు తప్పు బట్టలేదు. సంసారానికి వెళ్లిన మొదటి రోజు నుండి కూడా తాను ఎక్కడ ఉ ంటున్నానో అన్న అంశం గుర్తుపెట్టుకొని మరీ ప్రవర్తిస్తోంది.

తన పుట్టినింట్లో చేసిన దానికి , ఇక్కడ తాను చేసే దానికి ఎంతో వ్యత్యాసం ఉంది. ఉదయాన్నే ఆకలైతే ఇంట్లో అమ్మ చేసిన టిఫెన్ ను ఏమాత్రం మొహమాటం లేకుండా పెట్టుకొని తినేసేది, పక్క వాళ్లకు తక్కువ వస్తే వాళ్ళు వేరే చేసుకొని తింటారు అన్న భావన తనలో ఉ ండేది.

కానీ అత్త వారింట్లో చేసేదీ తనే, చేసిన తరువాత అందరికీ కొసరి కొసరి వడ్డించి మరీ మిగిలింది తృప్తిగా సరిపెట్టుకొనేది. అలా అని ఆ పనిని తను అయిష్టంగా కాకుండా ఎంతో ఇష్టంగా , తన గౌరవాన్ని తాను నిలబెట్టుకునే విధంగా ప్రవర్తిస్తూ చేస్తోంది. దీనివల్ల తనకు వచ్చే సంతోషం ఎవరితో పంచుకోలేనంత అద్భుతంగా ఉంది.

అక్కడ చేసే అల్లరి పనులు , ఇక్కడ తాను చేయలేక పోతోంది. పెద్దరికం తనను ఒక హోదాలో చూపిస్తోంది.

ఇంట్లో అందరూ తనకిచ్చే మర్యాద ముందు మిగిలినవన్నీ చాలా చిన్నవిగా అనిపిస్తున్నాయి. అనతి కాలంలోనే తన భర్త కన్నా ఇంట్లో వారందరిచేత మంచి పేరు తెచ్చుకుంది.

********

ఎప్పటిలాగే ఫోన్ చేసి కుశల ప్రశ్నలు అడుగుతోంది లహరి వాళ్ళ అమ్మ. "అంతా బాగుందా ?"అంది ఆమె." ఆ ... బాగుంది "అంది లహరి.

ఎందుకలా అడిగిందో తెలుసుకోవాలన్న కుతూహలం మొదలైంది



ఆమెలో.

"ఇంకేంటి విషయాలు ..."అంటున్న ఆమె మాటల్లో ఏదో అడగాలని, దానికి తన నుండి సమాధానం రాబట్టాలని అనుకుంటున్నట్టు ఉంది.

"మీ ఆడ పడుచు ఏం చేస్తోంది ?" అంది ఆమె

"ఏం చేస్తుంది , ఇంట్లోనే ఉంది తనకు ఈ మధ్య ఒక సంబంధం వచ్చింది.అబ్బాయిది కూడా ఈ ఊరే"అని ఇంకాచెప్ప బోయే ఆమె మాటలను మధ్యలోనే కత్తిరించింది వాళ్ళ అమ్మ .

" ఆ సంగతి నాకు వేరే వాళ్ళ ద్వారా తెలిసింది, అయినా అటువంటి విషయాలు పంచుకోవడానికి నేను పనికి రాకుండా పోయానా ?" అంది ఘాటుగా

"అమ్మ అసలు ఇప్పుడు ఏమైంది ఎందుకలా ఏవేవో మాట్లాడుతున్నావ్? నువ్వు నాకు చెప్పాల్సింది పోయి నాతో అలా మాట్లాడితే ఎలా ?" అంది.

"చూసావా , ఎప్పుడైనా ఇంతే ఉన్నది అడిగితే ఎవరికైనా నిష్టూరంగానే ఉంటుంది , నీకు ఆ ఇంటి నీళ్ళు బాగానే ఒంటబట్టినట్టున్నాయి" అంది ఇంకాస్త వెటకారంగా ఏమాత్రం తగ్గకుండా

ఇంతలో అవతల వైపు నుండి నిశ్శబ్దం పూనుకుంది. కాసేపు ఉలుకు పలుకు లేదు.ఎవరికీ వారు మాటల జడి నుండి కాస్త మెల్లగా తప్పుకున్నారు.

********

ఓ మంచి రోజు సాయంత్రం లహరి వాళ్ళ ఆడపడుచు నిశ్చితార్థానికి అందరూ కలుసుకున్నారు. అక్కడ అంతా పండుగ వాతావరణం నెలకొంది, వచ్చిన వారు అందరూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకోవడం, యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం చేస్తున్నారు.

లహరి, వాళ్ళ అమ్మ , అత్త ముగ్గురు భోజనానికి ఒకే చోటికి చేరారు.

"ఇంకేం వదినా , అమ్మాయి మా యింటికి వచ్చింది మొదలు అసలు మేము ఏం పనులు చేస్తున్నామో మాకే తెలియదు. ఇంట్లో మమ్మల్ని ఒక్క పని కూడా ముట్టుకోనీయదు. మేము చేయాలనుకున్న పని పూర్తై మా ముందు కనపడుతుంది. మేము తను వచ్చినప్పటి నుంచీ తినడం, విశ్రాంతి తీసుకోవడం తప్ప మరొకటి చేయడం లేదు. మనసంతా ఎటువంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా ఉంది. ఇప్పుడు మా అమ్మాయికి ఈ సంబంధం కుదరడానికి కూడా మా కోడలే కారణం.

ఒక రోజు మా బంధువులమ్మాయి మా ఇంటికి వచ్చింది. ఇంట్లో తను ఉండే విధానం చూసి , కోడలే ఇంత హాయిగా ఇక్కడ పనులు చేసుకుంటున్నది అంటే, ఇక్కడ పెరిగిన అమ్మాయి ఇంకెంత బాగా ఇల్లు చక్కబెట్టుకుంటుందో కదా అని అనుకొని మాతో ఈ సంబంధం మాట్లాడారు.

నిజం చెప్పనా వదినా మా అమ్మాయి కూడా ఇలా మంచి పేరు తెచ్చుకుంటుందన్న నమ్మకం నాకు లేదు" అంది లహరి వాళ్ళ అత్త.

ఆమె మాటలకు ఏం చెప్పాలో నోట్లో మాటలు రావడం లేదు.

కూతురు పెంపకం గురించి ఆమె మాట్లాడుతుంటే ఇందులో తమ గొప్ప తనం ఏముంది అనిపించింది, లహరి తన ప్రవర్తనతో మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా , కన్న తల్లి తండ్రులకు కూడా మంచి పేరు, గౌరవం తెచ్చి పెట్టింది.

ఇన్నాళ్లు నేను లేనిపోని అర్థం లేని మాటలు మాట్లాడి నా గౌరవాన్ని నేనే తగ్గించుకోవడం ఎంత వరకు సమంజసం అనుకుంది.

ప్రతి ఆడపిల్లా ఇలా అమ్మ గారి కుటుంబ గౌరవాన్ని అత్త గారింట్లో పెంపొందిస్తే ఎంత బాగుంటుంది .

**సింగంపల్లి శేష సాయి కుమార్**
**8639635907**

# సమయస్ఫూర్తి

బస్టాండ్ లో కూర్చుని ఉన్నారు శ్రీధర్, విశాల, బాబీ. తన చేతిలోని క్రికెట్ బాల్ కేసి సంతోషంగా చూస్తున్నాడు బాబీ. అది చూసి చిరాకుపడ్డాడు శ్రీధర్.

"నీకు మరోసారి చెబుతున్నాను. ఆదివారం వచ్చిందని 'క్రికెట్' అంటూ పరిగెత్తకు. మీ అమ్మ చెప్పిందని , నువ్వు తొమ్మిది చదువుతున్నావని క్రికెట్ బాలు కొన్నాను. వచ్చే ఏడాది పదవతరగతిలోకి వస్తావు. అప్పుడు పూర్తిగా చదువు మీదే దృష్టి పెట్టాలి. అర్థమయ్యిందా?" అన్నాడు శ్రీధర్ బాబీతో.

"అలాగే నాన్నా" అని బుద్ధిగా తలూపాడు బాబీ. హైస్కూల్ గ్రౌండ్ లో శేఖర్ బృందం క్రికెట్ ఆడుకుంటున్నారు. వాళ్ళ బాల్ పాడైపోయింది.అలాగే ఆడుతున్నారు. తను కొత్త క్రికెట్ బాల్ వాళ్లకి ఇస్తే ,వాళ్ళ మొహాలు ఎంత ఆనందంగా వెలిగిపోతాయో ఊహించుకుంటూ సంతోషపడుతున్నాడు బాబీ.

శ్రీధర్ అసహనంగా మూడోసారి వాచీ చూసుకున్నాడు. ఇంకా అరగంట ఉంది వాళ్ళ బస్సు రావడానికి. విశాల రెండు బిస్కట్లు కొడుక్కి ఇచ్చింది. బాబీ తింటూ ఎదురుగా ఉన్న సీట్ల వైపు చూసాడు.

మూడు సీట్లు ఉన్నస్టీల్ సోఫాలో ఒకావిడ, నాలుగేళ్ల పాపతో కూర్చుని ఉంది. ఆమె పక్కనే ఓ యువతి పక్కనే ఉన్న స్తంభానికి ఉ న్న ప్లగ్ సాకెట్ లో తన సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టుకుంది. తర్వాత తన హ్యాండ్ బాగ్ లోంచి ఒక చిన్న ఫోన్ తీసి ఎవరితోనే మాట్లాడుతోంది.

సుమారు ఇరవై ఏళ్ళు ఉన్న యువకుడు, సోఫా వెనుక నుండి వచ్చి తన ఫోన్ ఇంకో సాకెట్ లో ఛార్జింగ్ పెట్టుకున్నాడు. రెండు నిముషాలు అయ్యాకా ఫోన్ చెక్ చేసుకుని, ఛార్జింగ్ అవ్వలేదని పెదవి విరిచి, చార్జర్, ఫోన్ తీసుకుని జేబులో పెట్టుకున్నాడు. ఫోన్



మాట్లాడుతున్న అమ్మాయి కేసి చూసాడు.ఆ అమ్మాయి పూర్తిగా ఫోన్ మాట్లాడటంలో నిమగ్నం అయ్యిందని గ్రహించాడు.

అంతే! మెరుపు వేగంతో ఆ యువకుడు, చార్జింగ్ లో ఉన్న ఆ అమ్మాయి ఫోన్ తీసుకుని పరిగెత్తాడు.

బాబీ 'అక్కా, నీ ఫోన్ ఎవరో పట్టుకుపోతున్నాడు' అని పిలిచాడు. ఆ అమ్మాయి 'అయ్యో నా ఫోన్'అని గాభరా పడింది. బాబీ వెంటనే పరిగెత్తి, చేతిలోని క్రికెట్ బాల్ గురిచూసి ఆ యువకుడి వైపు బలంగా విసిరాడు. బాల్ సూటిగా వెళ్లి యువకుడి వీపుకి తగిలింది. వాడు 'అబ్బా' అంటూ ఒక్క క్షణం ఆగాడు. బాబీ 'దొంగ ..పట్టుకోండి' అని అరిచాడు. ఎదురుగా వస్తున్న ఒక పెద్దాయన, యువకుడ్ని బలంగా పట్టుకున్నాడు. ఈలోగా ఫోన్ అమ్మాయి వచ్చింది. నా ఫోన్ పట్టుకుపోతున్నాడని చెప్పింది .నలుగురూ చేరి అతనికి దేహశుద్ధి చేసి, ఫోన్ ఆ అమ్మాయికి ఇచ్చారు.

బాబీ తన క్రికెట్ బాల్ వెతికి తెచ్చుకున్నాడు. "థాంక్స్" అంది ఆ అమ్మాయి బాబీతో.

"అక్కా మా అమ్మ ఎపుడూ చెబుతుంది, పరాకుగా ఉండకూడదు, మనపని మీదే దృష్టి పెట్టాలని"అని అన్నాడు బాబీ. ఆమె చిన్నగా నవ్వి,బాబీ భుజంమీద చేయి వేసి నడిపించుకుంటూ వచ్చింది.

"నీ ఫోన్ దొరికిందా అమ్మా?" అడిగింది విశాల.

"మీ అబ్బాయి సమయస్ఫూర్తి వలన దొరికింది. మీ పెంపకం చాలా బాగుంది ఆంటీ" అంది ఆ అమ్మాయి. విశాల పెదవులమీద దరహాసం చోటుచేసుకుంది. బాబీని ఆప్యాయంగా అక్కున చేర్చుకుంది.

శ్రీధర్ కూడా కొడుకు కేసి ఆనందంగా చూసాడు.

**ఎం.ఆర్.వి.సత్యనారాయణ మూర్తి ,**
**పెనుగొండ. 9848663735**



# ‘క్షణికావేశాలు - ఆత్మహత్యలు’

**ఈ ప్రపంచంలో అత్యున్నతమైనది మానవ జీవితం. జీవితంలో వచ్చు అనేక ఒడుదుడుకులను ఎదుర్కొంటూ జీవిత యాత్రను కొనసాగిస్తూ, తన జీవితాన్ని, కుటుంబాన్ని సురక్షితంగా, సంతృప్తికరంగా పూర్తి చేసే విధంగా మానవుడు తన జీవితాన్ని కొనసాగించాలి. అయితే జీవితంలో వచ్చు చిన్న, చిన్న సమస్యలను ఎదుర్కేనే శారీరక మానసిక సామర్థ్యాన్ని కోల్పోయి క్షణికావేశంలో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో ముగింపు పలుకుట అత్యంత బాధాకరమైన విషయం. ప్రతీ సంవత్సరం 8 లక్షల మంది వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది అని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సుసైడ్ ప్రివెన్షన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ సంస్థల నివేదికలు చెబుతున్నాయి.**


**(ఐ.ప్రసాదరావు , 9948272919)**

ప్రతీ 40 సెకన్లకు ఒక ఆత్మహత్య అనగా రోజుకు 3000 మంది ప్రాణాలు విడుస్తున్నారు. ప్రతీ 3 గురు మగవారి ఆత్మహత్య లలో 1 మహిళ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు వివిధ కారణాలతో తన జీవితంలో రెండు/ మూడు సార్లు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. యువకులు, మధ్య వయస్సు కలిగిన వారు 15-45 సంవత్సరాల మధ్య ఉన్న వారు ఎక్కువగా ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, కుంగుబాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, గృహహింస, వివక్షత, అవమానం భరించలేక, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, మత్తు బానిసలు, ప్రేమ విఫలం, భావావేశం తదితర కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది. లిలిలి ఆత్మహత్యలలో ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ లాండ్ లోని “లెసితో” దేశం అగ్రస్థానంలో ఉండగా, మన భారతదేశం 2019 గణాంకాలు ప్రకారం 12.70% అనగా సంవత్సరానికి 2 లక్షల మంది పైబడి ఆత్మహత్య మరణాలతో ఆసియాలోనే ప్రథమ స్థానంలో ఉండుట ఆందోళన కలిగించే అంశం. సామాజిక సమస్యగా , సీరియస్ అంశంగా పరిగణించి, నివారణ చర్యలు చేపట్టాలి. 18-30 సంవత్సరాల వయసు కలిగిన వారు ఒక్క 2019లో 48,000 మరణించుట బాధాకరమైన విషయం. 18 సంవత్సరాల వయస్సు గల వారు 9.6% గా, 18-30 వారు 48.77%గా, 30-45 వారు 44.29% గా ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర 13.4%, తమిళనాడు 10.3%, పశ్చిమ బెంగాల్ , మధ్య ప్రదేశ్, కర్ణాటక ఈ ఐదు రాష్ట్రాల కలిపి దేశంలో ఆత్మహత్యల్లో 50.9% ఈ రాష్ట్రాల్లోనే జరగడం గమనార్హం. 77% ఆత్మహత్యలు పేద, మధ్య ఆదాయ వర్గాల ప్రజలు చేసుకుంటున్నారు. అదే సమయంలో ధనిక వర్గాల వారు కూడా 24.5% ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది . సౌత్ ఈస్ట్ ఆసియా, వెస్ట్ పసిఫిక్ ప్రాంతాల్లో ప్రజల మరణాల్లో 26% శాతం ఆత్మహత్యలే...

మన భారత దేశం ఆత్మహత్యల నివేదిక లో 12వ స్థానంలో 12.70% తో ఉండుట గమనార్హం. రకరకాల మార్గాల ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వాటిలో పురుగుమందులు (పెస్టిసైడ్) తీసుకుని సుమారు 20% మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

లిలిలికేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆత్మహత్య చేసుకొనుటలో ముందు వరుసలో ఉంటున్నాయి .దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం సగటున 2526 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆత్మహత్య చేసుకొను వారిలో రోజూ వారీ వేతన జీవులు 22.4%, గృహిణులు 17.1%, విద్యార్థులు 7.6%, నిరుద్యోగులు 9.6% ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. పుదిచ్చరి, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులు ప్రాంతంలో కూడా ఆత్మహత్యలకు నిలయం అవుతున్నాయి. 2019లో మన దేశంలో రైతులు 10,281 మంది ఆత్మహత్య చేసుకొనుట జరిగింది. 2016 గణాంకాలు ఒకసారి పరిశీలిస్తే 2,30, 314 మంది ఆత్మహత్య లు కఠోర వాస్తవం... ఇదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల మంది ఆత్మహత్య చేసుకొనుట జరిగింది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెబుతోంది.

**(మిగతా 8వ పేజీలో)**





(7వపేజీ తరువాయి)

సగటున ప్రతి పదివేలు మరణాల్లో మన దేశంలో 1.4% శాతం ఆత్మహత్యలే.. ఒక విధంగా చెప్పాలంటే, యుద్ధాలు/ హత్యలు మరణాలు కంటే ఈ ఆత్మహత్యలే ఎక్కువగా జరుగుతున్నాయి... ప్రతీ 20 మంది ఆత్మహత్యా ప్రయత్నాల్లో ఒకరు ప్రాణం కోల్పోవటం జరుగుతుంది.

లిలిలి ఆత్మహత్య ప్రయత్నం కూడా మన దేశంలో నేరంగా పరిగణిస్తారు. ఎంతటి సమస్యనైనా తన విచక్షణా జ్ఞానంతో పరిష్కారం కోసం ఆలోచనలు చేయాలి. ముఖ్యంగా మానసిక ఒత్తిడి (స్ట్రెస్) జయించాలి.

శారీరక మానసిక సామర్థ్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి. ధ్యానం, యోగా, క్రీడలు ద్వారా శారీరక మానసిక ధృఢత్వాన్ని పెంపొందించుకోవాలి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మాధ్యమాలు సక్రమంగా వాడాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, ప్రవర్తన పట్ల మరింత శ్రద్ధ చూపాలి. స్నేహితులు వలే చక్కటి సలహాలు సూచనలు ఇవ్వాలి. మార్కులు/ ర్యాంకు/ గ్రేడ్ లు కొరకు అధికంగా ఒత్తిడి చేయరాదు. తల్లిదండ్రులు తమ అభిలాషలు, లక్ష్యాలు బలవంతంగా పిల్లలపై రుద్దరాదు. జీవితంలో వచ్చు అనేక ఒడుదుడుకులను ఎదుర్కొనే విధంగా నైతిక, మానవతా విలువలు తెలియపరచే కథలు, అబ్రహం లింకన్, ఆల్వా ఎడిసిన్, ఐన్స్టీన్, ఆంధ్ర కేసరి, శివాజీ, అబ్దుల్ కలాం వంటి వారి జీవిత కథలు తెలపాలి. తెలంగాణాలో ఇటీవల ఉ ద్యోగాలు కోసం కొంతమంది యువత ఆత్మహత్య చేసుకొనుట జరిగింది. ఇటువంటి నిర్ణయాలు వైపు ప్రయాణం చేయరాదు.



ప్రభుత్వాలు కూడా ఉద్యోగ ఖాళీల భర్తీకి " జాబ్ క్యాలెండర్" రిలీజ్ చేస్తూ నిష్పక్షపాతంగా, మెరిట్ , రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తిచేయాలి. యువత కూడా ఉద్యోగ ఉపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను, నేటి సమాజానికి అవసరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలి. దానికి అనుగుణంగా విద్యాలయాల్లో కూడా సిలబస్, సదుపాయాలు కల్పించాలి. సంక్షేమ పథకాలు అమలుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, అంతకంటే ఎక్కువగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుట మరింత తలసరి ఆదాయం పెరిగి అభివృద్ధిలో ముందుకు సాగుతారు అని ప్రభుత్వాలు గ్రహించాలి. కుటుంబ వ్యవస్థలో కూడా అనురాగం, ప్రేమ ఆప్యాయతలు పెరిగే విధంగా ఇంటి పెద్దలు, తల్లిదండ్రులు చూసుకోవాలి. ఇంట్లో ఉన్నా, పక్కపక్కనే ఉన్నా టీ.వీ లు, సెల్ ఫోన్ చూస్తూ కాలం గడుపుతూ ఉండుట వలన కుటుంబ సభ్యుల మధ్య కూడా అనుబంధాలు బలహీనమై , ఒంటరితనం పెరిగి మానసిక రుగ్మతలకు లోనై ఇబ్బంది పడుతున్నారు. విజయం సాధించినప్పుడు అభినందనలు ఎలా చెబుతారో... ఓటమి పాలైనప్పుడు మరింత ధైర్యం చెబుతూ, వెన్నంటే నడవాలి. ధైర్యం నింపాలి. భరోసా కల్పించాలి. అప్పుడే 15-25 సంవత్సరాల మధ్యకాలంలో చేసుకునే యువత ఆత్మహత్యలు తగ్గించగలము... వృద్ధులు, పెద్దలు పట్ల మరింత శ్రద్ధ చూపాలి. ఆర్థిక స్వావలంబనకే ఎక్కువ మంది ప్రాధాన్యత ఇస్తున్న నేటికాలంలో బంధాలు బలపరచుకునే విధంగానూ ఆలోచనలు చేయాలి కరోనా కాలంలో చాలామంది ఇబ్బందులు పడ్డారు. వీరి కన్నీళ్లు తుడవడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి. సంక్షేమ పథకాలు అమలుతో కొంతమేరకు ఉపశమనం కలిగించినా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుట ద్వారా, బ్రతుకులకు భరోసా కల్పించుట ద్వారా ఈ ఆత్మహత్యలు తగ్గించవచ్చు. 2003 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో " ఆత్మహత్య నివారించే దిశగా" ( వరల్డ్ సుసైడ్ ప్రివెన్ష్ డే) సెప్టెంబర్ 10వ తేదీన అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. కౌన్సెలింగ్ చేస్తున్నారు. మద్యం, మత్తు మందులు దూరంగా ఉ ండేటట్లు చూడాలి. నిఘా పెంచాలి. మనం అందరం మన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఇరుగు పొరుగు వారితో మంచి సంబంధాలు కలిగి ఉంటూ, ఒంటరితనం జయించే విధంగా వసుధైక కుటుంబంలా మారినచో ఇటువంటి మరణాలను మట్టి కురిపించి, మంచి సమాజం ఏర్పాటు చేయవచ్చు..... " లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" గా , ఈ జీవితం అద్భుతమైన వరంగా మార్చుకుని, జీవిత ప్రయాణం కొనసాగిద్దాం....



# గోధుమ పిండితో టేస్టీ బిస్కెట్లు..

ఇంట్లో తయారు చేసే బిస్కెట్లు అనగానే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది మైదాపిండితో తయారు చేసిన బిస్కెట్లు.. కానీ గోధుమ పిండితో కూడా బిస్కెట్లు తయారు చేసుకోవచ్చు.. చాలా హెల్దీ కూలగడా.. సాధారణంగా పిల్లలు బిస్కెట్లు ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఇలా ఇంట్లోనే హెల్దీగా తయారు చేసిన బిస్కెట్లు.. పిల్లలకు చేసి పెడితే ఇష్టంగా తింటారు. ఇంకా పిల్లలకు ఆరోగ్యం క్షూడా. పిల్లలకు స్కూల్స్ స్నాక్ లాగా పెట్టొచ్చు . పైగా చాలా రోజులు నిల్వ కూడా ఉంటాయి. ఇతి తక్కువ సమయంలోనే వీటిని తయారు చేసుకోవచ్చు. మరీ టేస్టీ అండ్ హెల్దీ గోధుమ పిండి బిస్కెట్లు ఎలా తయారు చేసుకోవాలి? వాటికి కావాల్సిన పదార్థాలేంటో తెలుసుకుందాం..

**గోధుమ పిండి బిస్కెట్ల తయారీకి కావాలిసిన పదార్థాలు**

ఒక కప్పు గోధుమ పిండి/ పావు టీ స్పూన్ యాలుకలు పొడి/ చిటికెడు జాజికాయ పొడ్ణి/ రుచికి సరిపడినంత సాల్ట్ / నెయ్యి నాలుగు స్పూన్ లు/ పంచదార పావుకప్పు / పాలు పావు కప్పు/ ఆయిల్ / చిటికెడు సోడా ఉప్పు

**గోధుమ పిండి బిస్కెట్లనుతయారు చేసుకునే విధానం..**



ముందుగా బిస్కెట్ల కోసం ఒక పెద్ద గిన్నెలో గోధుమపిండిని జల్లించి వేసుకోవాలి. ఇలా చేయండం వల్ల పిండిలో ఉండలు ఉండవు. ఒక బౌల్ తీసుకుని అందులో పాలు, పంచదార, యాలుకలు పొడి, నెయ్యి, జాజికాయ పొడి, వేసి బాగా మిక్స్ చేయాలి. ఆ తర్వాత ఇందులో రుచికి సరిపడినంత సాల్ట్, చిటికెడు వంట సోడా, గోధుమ పిండి వేసి బాగా కలిపి చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఆ తర్వాత కలిపిన పిండిని 10 నిమిషాలు అలానే ఉంచి మూత పెట్టి కాపేపు పక్కన పెట్టుకోవాలి.

ఇప్పుడు ఈ పిండిని రెండు భాగాలుగా చేసుకొని.. సగభాగం చపాతీలాగా మందంగా చేసుకోవాలి. వాటిని మీకు కావాల్సిన షేప్‌లో కట్ చేసుకోవాలి. ఇప్పుడు వాటిని కడాయిలో నూనె వేడయ్యాక అందులో వేసి బాగా ఎర్రగా అయ్యేంత వరకు డీ ఫ్రై చేసి పక్కకు తీసుకోవాలి. అంతే మీకు ఎంతో రుచికరంగా టేస్టీ గోధుమ పిండి బిస్కెట్లు రెడీ అయి-ఐనట్లే. ఈ బిస్కెట్లను గాలి తగలకుండా నిల్వ చేస్తే కనీసం 10-15 రోజులైన నిల్వ ఉంటాయి. ఇంకెందుకు లేట్ మీరు ఓ సారి ట్రై చేయండి.

# మొహం కడిగేటప్పుడు ఈ తప్పులు చేయకండి

సాధారణంగా ప్రతీ ఒక్కరు తన చర్మ సౌదర్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. మొహం ఎల్లప్పుడూ కాంతివంతంగా, అందంగా, ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని కోరుకుంటారు. దీని కోసం అమ్మాయిల నుంచి అబ్బాయిల వరకు అందరూ రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుంటారు. వేలకు, వేలు బ్యూటీ పార్లర్లో ఖర్చు చేస్తూ ఉంటారు. అయితే చర్మానికి సంబంధించిన చిన్న చిన్న పొరపాట్లే ముఖ కాంతిని దూరం చేస్తాయని గుర్తించలేకపోతారు. మొహం కడిగేటప్పుడు ముఖ్యంగా ఈ విషయాలను గుర్తుపెట్టుకోవాలి. నీటితో మొహాన్ని శుభ్రం చేసుకునేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాము..

**సబ్బు :** చాలా మొహానికి సాధారణ సబ్బు మాత్రమే వాడుతుంటారు. కానీ సబ్బు చర్మం పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. సబ్బులోని అధిక మొత్తంలో డిటర్జెంట్ ఉంటుంది. ఇది చర్మాన్ని నిర్జీవం చేస్తుంది. అందువల్ల మొహానికి సబ్బు కంటే ఏదైనా ఫేస్ వాష్ ఉపయోగించడం మంచిది. ఫేస్ వాష్ కొనలేనివారు శనగపిండితో కూడా ముఖాన్ని శుభ్రం చేసుకోవచ్చు.



**గోరువెచ్చని నీరు :** ముఖాన్ని ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. చాలా వేడి లేదా చాలా చల్లటి నీటితో కడగడం వల్ల చర్మం పొడిబారుతుంది. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు పొరపాటున కూడా ముఖం కడుక్కోవడానికి వేడి నీటిని ఉపయోగించకూడదు. ఇది మొహాన్ని పాడుచేస్తుంది. అలాగే మొహాన్ని రోజుకు నాలుగు, ఐదు సార్లు మాత్రమే శుభ్రం చేసుకోవాలి. పదే పదే కడగడం వల్ల ఛాయా తగ్గిపోవడం మొదలవుతుంది.

**చేతులను శుభ్రం కడుక్కోవాలి :** మొహాన్ని కడుక్కోవడానికి ముందు చేతులను సబ్బు, శుభ్రమైన నీటితో కడుక్కోవాలి. మురికి చేతులతో మొహాన్ని కడగడం ద్వారా చర్మానికి హాని కలిగిస్తుంది. చేతి పై ఏదైనా కెమికల్, ఇంక్ లాంటి ఉన్నప్పుడు అలాగే మొహాన్ని శుభ్రం చేయడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది.

# ముక్కు బ్లాక్ అయిందా? ఈ చిట్కాలు పాటిస్తే త్వరగా ఉపశమనం

ముక్కు దిబ్బడకు జలుబు, ఇతర శ్వాస సంబంధ సమస్యలు, అలర్జీలు వంటి అనేక కారణాలు వుంటాయి. ఇలాంటి సందర్భాల్లో కొన్ని సులభమైన ఇంటి చిట్కాలతో ఉపశమనం పొందవచ్చు. ముక్కు దిబ్బడ అనేది సాధారణమైన శ్వాస సమస్య, ఈ సమస్యతో చాలా అసౌకర్యం కలుగుతుంది. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తో పాటు, నిద్రకు కూడా అంతరాయం కలిగిస్తుంది. సమస్య తీవ్రతను బట్టి రోజువారీ పనుల మీద కూడా ప్రభావం చూపుతుంది.

**ఉప్పు నీటితో గార్గిల్ (సెలైన్ స్ప్రే) :** ఉప్పు కలిపిన నీటిని ముక్కులో వేసుకోవడం ద్వారా ముక్కులో ఉండే తేమ పెరుగుతుంది. ఫలితంగా దిబ్బడ తగ్గుతుంది. ఉప్పు నీరు ముక్కులో ఉండే వ్యర్థాలను తొలగించి శ్వాసనాళాలను శుభ్రం చేస్తుంది. గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలిపి, ఆ ద్రావణాన్ని ముక్కులో తీసుకోవాలి.

**వేప లేదా యూకలిప్టస్ నూనె :** యూకలిప్టస్ ఆయిల్ లేదా వేపం ఆయిల్ తో ముక్కు దిబ్బడను తగ్గించుకోవచ్చు. ఈ నూనెలను ఆవిరి పట్టడం వల్ల శ్వాస నాళాల్లో ఉండే శ్లేష్మాన్ని కరిగించి, శ్వాస మార్గాలను సాఫీగా చేస్తాయి. గోరువెచ్చని నీటిలో 2-3 చుక్కల యూకలిప్టస్ నూనె లేదా వేప నూనె వేయాలి. ఈ నీటి నుంచి వచ్చే ఆవిరిని దుప్పటి కప్పుకుని ముక్కు ద్వారా, నోటి ద్వారా పీల్చుకోవాలి.

**ఆవిరి పట్టడం :** ఆవిరి పట్టడం ద్వారా ముక్కులోని శ్లేష్మాన్ని సులభంగా కరిగించి, దిబ్బడను తగ్గించుకోవచ్చు. ఒక పాత్రలో వేడి నీటి ఆవిరిని



దుప్పటి కప్పుకుని శ్వాసగా తీసుకోవాలి. దీని వల్ల ముక్కులో ఉండే శ్లేష్మం త్వరగా కరుగుతుంది.

**గోరువెచ్చని నీరు తాగడం :** వేడినీరు లేదా గోరువెచ్చని నీళ్ల లేదా ఇతర పానీయాలు తాగడం ద్వారా ముక్కులో ఏర్పడిన అదనపు శ్లేష్మాన్ని తగ్గించుకోవచ్చు. ఇది శరీరానికి తేమను అందించి శ్వాస మార్గాలను తెరిచి, ముక్కులో నెమ్మదిగా శ్వాస తీసుకోవడంలో సహాయపడుతుంది.

**తేనె మరియు అల్లం :** అల్లం రసానికి తేనె కలిపి తీసుకుంటే ముక్కు దిబ్బడ తగ్గుతుంది. అల్లం కషాయం వెచ్చగా తాగినా మంచి ఫలితం ఉంటుంది. అల్లం లోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శ్వాస మార్గాలను సాఫీ చేస్తాయి. ఒక టీ స్పూన్ అల్లం రసం మరియు ఒక టీ స్పూన్ తేనె కలిపి తాగడం ద్వారా ఉపశమనం పొందవచ్చు.

**తేమపరిమాణం :** ఇంటిలో గాలి తేమను నియంత్రించడానికి హ్యూమిడిఫైయర్ ఉపయోగించడం ద్వారా ముక్కులోని ఎండిపోయిన శ్లేష్మం తేమగా మారి దిబ్బడ తగ్గవచ్చు.

**శీతోష్ణపరిమాణం క్రమంగా ఉంచడం :** ముక్కులో దిబ్బడ సమయంలో చల్లటి గాలి లో ఎక్కువగా తిరగకూడదు. వెచ్చగా ఉండే పరిసరాల్లో ఉండడం ద్వారా ముక్కు దిబ్బడ తగ్గుతుంది.

**తగినంత విశ్రాంతి :** విశ్రాంతి తీసుకోవడం శరీరానికి శక్తి సంతరించుకుని వ్యాధిని ఎదుర్కోవడానికి సమాయత్తం అవుతుంది. శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం వలన ఇన్ఫెక్షన్ త్వరగా తగ్గుతుంది. శ్వాస సమస్యలను తట్టుకోవడానికి మెరుగైన సామర్థ్యం పొందుతుంది.

**ముక్కు దిబ్బడ నివారణకు కొన్ని ముఖ్యమైన సూచనలు**

అలర్జీకి కారణమయ్యే కారకాలు గమనించి వాటికి దూరంగా ఉండాలి. పొగ మరియు గాలి కాలుష్యం ఉన్న ప్రదేశాల్లో ఉండకపోవడం మంచిది.

ఇవి మీకు తాత్కాలిక ఉపశమనం ఇస్తాయి, కానీ, ముక్కు దిబ్బడ సమస్య తీవ్రంగా ఉంటే డాక్టర్ ను సంప్రదించడం మంచిది.

ప్రకాష్ రాజ్ దర్శకత్వం వహించిన 'ఉలవచారు బిర్యానీ'తో కథానాయకుడిగా పరిచయమైన యువకుడు తేజస్ కంచర్ల. 'హుషారు'తో విజయం అందుకున్నారు. పాయల్ రాజ్‌పుత్ 'ఆర్‌డిఎక్స్ లవ్'లోనూ హీరోగా నటించారు. అయితే... ఆ సినిమా ఆశించిన విజయం అందుకోలేదు. చిన్న గ్యాప్ తీసుకుని 'ఉరుకు పటేల' అంటూ ఈ రోజు థియేటర్లలోకి వచ్చారు. వినాయక చవితి సందర్భంగా నేడు థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఎలా ఉంది? మ్యాటర్ ఏంటి? అనేది రివ్యూలో చూద్దాం.

**కథ** : ఊరి సర్పంచ్ రామరాజు (గోపరాజు రమణ) కుమారుడు పటేల (తేజస్ కంచర్ల). చదువుకున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని అతని కోరిక. ఏడో తరగతిలో చదువు ఆపేసిన పటేలను పెళ్లి చేసుకోవడానికి ఆ ఊరి అమ్మాయిలే కాదు.... చుట్టుపక్కల గ్రామాల అమ్మాయిలు కూడా ముందుకు రారు. అటువంటి పరిస్థితిలో స్నేహితుడి పెళ్లిలో పరిచయమైన డాక్టర్ అక్షర (ఖుష్బూ చౌదరి) ప్రేమిస్తుంది.

పటేలను అక్షర ప్రేమించడానికి కారణం ఏమిటి? అక్షర అంటే ఇష్టం ఉన్నప్పటికీ ఆమెను పెళ్లి చేసుకోనని పటేల ఎందుకు చెప్పాడు? అక్షయ పుట్టినరోజు నాడు ఆమె ఆస్పత్రికి వెళ్లిన పటేల ఎందుకు భయం పరుగులు తీశాడు? ఆ తర్వాత ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ** : ఉరుకు పటేల... ఇదొక లవ్లీ ఎంటర్‌టైనర్ అండ్ రొమాంటిక్ థ్రిల్లర్. ప్రచార చిత్రాల్లో ప్రేక్షకులకు చూపించినది కొంతే. ఈ కథలో అసలు విషయం, ఆ టైటిల్ వెనుక కహాని అంతా ఇంటర్వెల్ ముందు మొదలైంది. లవ్, కామెడీ సన్నివేశాలతో ఫస్టాఫ్ అలా అలా సరదాగా సాగితే... ఆ ఇంటర్వెల్ ముందు మెయిన్ ట్విస్ట్ రివీల్ చేసి సెకండాఫ్ మరో జానర్‌లో



ముందుకు వెళుతుంది. చివరకు, మూఢ నమ్మకాల మీద సందేశం ఇస్తూ ముగించారు'ఉరుకు పటేల' సినిమాకు తేజస్ కంచర్ల నటన, ఆయన క్యారెక్టరైజేషన్ బలంగా నిలిచాయి. ఇంటర్వెల్ ముందు ఒక ట్విస్ట్, క్లైమాక్స్ ముందు మరొక ట్విస్ట్... ఆ రెండిటిని బేస్ చేసుకుని దర్శకుడు వివేక్ రెడ్డి కథ రాసుకున్నారు. ఆ రెండు ట్విస్టులు బాగున్నాయి. అయితే... మధ్యలోని సన్నివేశాల్లో అంత బలం లేదు. సాధారణ సన్నివేశాలను సైతం తనదైన నటనతో తేజస్ కంచర్ల నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఆయన డైలాగుల్లో డబుల్ మీనింగ్ అక్కడక్కడ దొర్లినా నవ్వించాయి తప్ప విమర్శించేలా లేవు.

'ఉరుకు పటేల' కథకు బలహీనత వివేక్ రెడ్డి రచన. లవ్, ఫాదర్ అండ్ సన్ ఎమోషనల్, ట్విస్ట్స్, కామెడీ... కథలో అన్నీ ఉన్నాయి. నటీనటులను చక్కగా ఎంపిక చేశారు. కానీ, చక్కటి సన్నివేశాలు రాసుకోవడంలో, తెరకెక్కించడంలో ఫెయిల్ అయ్యారు. కథలో మూఢ నమ్మకాలను పైపైన టచ్ చేశారు. అందువల్ల, ఎటువంటి ఇంట్రెస్ట్ లేకుండా చాలా సన్నివేశాలు నిస్సారంగా ముందుకు వెళ్లాయి. 'చమ్మక్' చంద్రను కొట్టడానికి కొంత మంది వస్తారు. ఎందుకు? ఏమిటి? అనేది క్లారిటీ ఉండదు. గోపరాజు రమణ వంటి ఆర్టిస్టును ఆయన సరిగా వాడుకోలేదు. ప్రవీణ్ లక్కరాజు పాటలు, సన్నీ కూరపాటి కెమెరా వర్క్ బావున్నాయి. నిర్మాతలు బాగానే ఖర్చు చేశారు.తేజస్ కంచర్ల హ్యాండ్సమ్ హీరో. లుక్స్ పరంగా బావుంటారు. 'ఉరుకు పటేల'లోనూ అందంగా కనిపించారు. ఫస్టాఫ్ అంతా తెలంగాణ యువ కుడిగా స్వాగ్ చూపించారు. ఆయన ఎనర్జీకి తగ్గ సన్నివేశాలు వచ్చినప్పుడు హుషారుగా చేశారు. అయితే, తేజస్ కంచర్లకు ఇంటర్వెల్ తర్వాత నటన చూపించే అవకాశం వచ్చింది. టెన్షన్ చాలా చక్కగా చూపించారు. తన పాత్ర వరకు నటుడిగా న్యాయం చేశారు. ఖుష్బూ చౌదరి ఈ సినిమాతో తెలుగు చిత్రసీమకు పరిచయం అయ్యారు. అందంలో, నటనలో యువత మెచ్చేలా ఉన్నారు.

'మల్లేశం'తో పాటు పలు సినిమాల్లో హీరో హీరోయిన్లకు తండ్రిగా కనిపించిన ఆనంద చక్రపాణి... లుక్ పరంగా 'ఉరుకు పటేల'లో కొత్తగా ఉన్నారు. ఆయనను వైవిధ్యంగా చూపించిన చిత్రమిది. గోపరాజు రమణ హీరో తండ్రిగా పర్వాలేదు. 'చమ్మక్' చంద్ర కామెడీ వర్కవుట్ కాలేదు. సుదర్శన్ కొన్ని సన్నివేశాల్లో నవించారు.

హీరోగా, నటుడిగా తేజస్ కంచర్ల మరోసారి మెరిసిన సినిమా 'ఉరుకు పటేల'. ఆ పాత్రకు అవసరమైన స్వాగ్ చూపించారు. హుషారైన యువకుడి తాను పాత్రలకు పర్ఫెక్ట్ అని మరోసారి ప్రూవ్ చేసుకున్నారు. తేజస్ నటనతో పాటు కొన్ని కామెడీ సన్నివేశాలు బావున్నాయి. కానీ, దర్శకుడు వివేక్ రెడ్డి డిజప్పాయింట్ చేశారు.

---

ఈ మధ్య కొన్ని సినిమాలు స్టార్ పవర్ లేకపోయినా కంటెంట్ తో ప్రేక్షకులను మెప్పించాయి. కమిటీ కుర్రోళ్ళు.. ఆయ్ లాంటి చిత్రాలు అందుకు ఉదాహరణ. '35: చిన్న కథ కాదు' కూడా ఈ కోవలోకి చేరే సినిమాల్లా కనిపించింది ప్రోమోలు చూస్తే. రానా దగ్గుబాటి సమర్పణలో కొత్త దర్శకుడు నందకిశోర్ యేమాని రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ప్రోమోలున్నంత ఆహ్లాదకరంగా సినిమా కూడా ఉందా? తెలుసుకుందాం పదండి.

**కథ:**

ప్రసాద్ (విశ్వదేవ్ రాచకొండ).. సరస్వతి (నివేథా థామస్) తిరుపతిలో నివాసముండే ఒక మధ్య తరగతి జంట. వీరికి ఇద్దరు అబ్బాయిలు. వారిలో పెద్దబ్బాయి అయిన అరుణ్ (మాస్టర్ అరుణ్ దేవ్)కు లెక్కలంటే గిట్టదు. మిగతా సబ్జెక్టుల్లో మంచి మార్కులు సంపాదించినా.. గణితంలో మాత్రం ఎప్పుడూ సున్నానే వస్తుంటుంది. లెక్కల్లో అతనడిగే కొన్ని డౌట్లకు టీచర్లు సహా ఎవ్వరూ సమాధానం చెప్పరు. దీంతో గణితం పట్ల వ్యతిరేక భావం ఏర్పడి ఆ సబ్జెక్ట్ చదవకపోవడంతో ప్రతిసారీ జీరోనే వస్తుంటుంది. ఐతే తన స్కూల్లోకి చాణక్య (ప్రియదర్శి) అనే కొత్త లెక్కల మాస్టర్ రావడంతో అరుణ్ కు ఇబ్బందులు ఎదురవుతాయి. ఆ ఇబ్బందులు కుటుంబం వరకు వెళ్లి అరుణ్ ఇల్లు వదిలి వెళ్లిపోయే పరిస్థితి తలెత్తుతుంది. ఈ స్థితిలో అరుణ్ మళ్లీ ఇల్లు ఎలా చేరాడు.. గణితం మీద తన ఆలోచనను మార్చి ఆ సబ్జెక్టుపై అతను పట్టు సాధించేలా చేయడానికి సరస్వతి ఏం చేసింది.. చివరికి ఆమె లక్ష్యం నెరవేరిందా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**

మంచి కథలు చెబుతాం.. సందేశాలిస్తాం అంటే చూసే రోజులు కావివి. ఎంత చెడు చూపిస్తే సినిమాలు అంత బాగా ఆడుతున్న రోజుల్లో పనిగట్టుకుని ప్రధాన పాత్రలకు నెగెటివ్ షేడ్స్ అద్దుతుండడం గమనించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కొందరు దర్శకులు పట్టుబట్టి 'మంచి' కథలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఐతే ఆ మంచి క్లాస్ పీకినట్లు చూపిస్తే ప్రేక్షకులకు ఎక్కదు. కథనంలో వినోదానికి ఢోకా లేకుండా చూసుకోవడం.. ప్రధాన పాత్రలను ప్రేక్షకులు రిలేట్ చేసుకునేలా తీర్చిదిద్దడం.. అర్థవంతమైన-ఆలోచన రేకెత్తించే సంభాషణలు జోడించడం.. వీటన్నింటికీ తోడు ఆర్టిస్టులు-సాంకేతిక నిపుణులు మనసు పెట్టి పని చేయడం.. ఇవన్నీ తోడైతేనే ప్రేక్షకుల్లో కదలిక వస్తుంది. వాళ్లకా మంచి చేరుతుంది. '35: చిన్న కథ కాదు'లో ఈ లక్షణాలన్నీ ఉన్నాయి. కథ పరంగా చూస్తే చాలా చిన్న పాయింట్ అయినా.. దాని ద్వారా చెప్పాలనుకున్న విషయం చాలా పెద్దది. అందుకే రెండున్నర గంటల పాటు చూసి ఆస్వాదించడమే కాదు.. ఆ తర్వాత ఆలోచించేలా కూడా చేస్తుందీ సినిమా. పిల్లలవి సున్నితమైన మనస్తత్వాలు. చిన్నతనంలో వాళ్లలో ఏర్పడే అభిప్రాయాలు పిల్లల మనసుల్లో ఎంతో బలంగా నాటుకుపోతాయి. ఏదైనా విషయంలో ప్రతికూల అభిప్రాయం ఏర్పడితే.. దాన్ని మార్చడం అంత తేలిక కాదు. ఐతే వాళ్లకు చెప్పాల్సిన భాషలో చెబితే ఆలోచన మార్చుకుని అసాధ్యం అనుకున్నది కూడా సుసాధ్యం చేస్తారనే మంచి సందేశం ఇచ్చే ప్రయత్నం చేశాడు '35: చిన్న కథ కాదు' ద్వారా నందకిశోర్ యేమాని. ఐతే మంచి పాత్రలు.. చక్కటి సన్నివేశాలు.. అర్థవంతమైన డైలాగులు ఈ మంచి కథకు తోడవడంతో ఎక్కడా క్లాస్ పీకుతున్న భావన కలగదు. ఒక




రకంగా చెప్పాలంటే ఈ సినిమాను తెలుగు 'తారే జమీన్ పర్' అని చెప్పొచ్చు. బహుశా దర్శకుడికి కూడా ఈ కథ రాయడానికి ఈ సినిమా స్ఫూర్తి అయి ఉంటే ఆశ్చర్యమేమీ లేదు. అందులో అసలు చదువే ఎక్కని కుర్రాడిలో తన టీచర్ ప్రేరణ కలిగిస్తే.. ఇక్కడ గణితం పట్ల మాత్రమే వ్యతిరేకత పెంచుకున్న కుర్రాడి సమస్యను తన తల్లే పరిష్కరిస్తుంది. ఐతే మనదైన పాత్రలు.. సన్నివేశాలు.. మాటలతో.. ఉట్టిపడే నేటివిటీతో ఇది అచ్చ తెలుగు సినిమా అనే భావన మాత్రం అడుగడుగునా కనిపిస్తుంది. ప్లాట్ పాయింట్ చాలా చిన్నదిగా కనిపించినా.. దాన్ని రెండున్నర గంటలకు విస్తరించిన స్క్రీన్ ప్లేలో దర్శకుడి ప్రత్యేకత కనిపిస్తుంది. పిల్లాడి సమస్యను వినోదాత్మకంగా చెప్పడం ద్వారా ఆరంభ సన్నివేశాలను సరదాగా నడిపించాడు. పిల్లాడితో పాటు తల్లిదండ్రులు.. టీచర్ పాత్రలు కూడా ఆసక్తికరంగా అనిపించడం.. ఆర్టిస్టులు కూడా చక్కగా పెర్ఫామ్ చేయడం.. సన్నివేశాలు-మాటలు సింపుల్ గా అనిపిస్తూనే ఆహ్లాదాన్ని పంచడంతో ప్రేక్షకులకు బోర్ కొట్టదు. కాకపోతే సన్నివేశాలు మరీ నెమ్మదిగా సాగుతున్న ఫీలింగ్ మాత్రం కలుగుతుంది. దర్శకుడి నరేషన్ స్టైలే అలా ఉంది మరి. ఈ కథను ఇలా చెప్పడమే కరెక్ట్ అని అతను ఫీలై ఉండొచ్చు. కానీ కొన్ని చోట్ల మాత్రం నరేషన్ మరీ నెమ్మదించిన భావన కలుగుతుంది. తొలి అరగంట వినోదం తర్వాత పిల్లాడి సమస్య తీవ్రమై భావోద్వేగాల వైపు కథ తిరుగుతుంది. ఆ సీన్లను కూడా దర్శకుడు బాగా డీల్ చేశాడు. దిక్కుతోచని స్థితిలో పిల్లాడు ఇంటి నుంచి వెళ్లిపోయాక.. అతణ్ని వెతికి పట్టుకునే క్రమం మీద కథ నడుస్తుందని అనుకుంటాం. కానీ ఆ వ్యవహారాన్ని సింపుల్ గా తేల్చేసి.. వేరే టాస్క్ వైపు కథనాన్ని నడిపించాడు దర్శకుడు. ఇంటర్వెల్ వరకు కొంచెం రేసీగా అనిపించే సినిమా.. ఆ తర్వాత ఓ అరగంట కొంచెం గందరగోళంగా అనిపిస్తుంది. కానీ పిల్లాడు గణితంలో 35 మార్కులు సంపాదించడం అన్నది పెద్ద టాస్క్ గా మారి.. దాంతోనే అన్ని సమస్యలకూ పరిష్కారం లభించే పరిస్థితి రావడంతో కథ రసకందాయంలో పడుతుంది. ఇలాంటి సందర్భాల్లో చాలా వరకు సినిమాటిక్ స్టయిల్లో కథను నడిపిస్తుంటారు. ఇందులో కూడా కథ పరంగా ఆ శైలినే అనుసరించినా.. సన్నివేశాలు చాలా వరకు రియలిస్టిగ్గానే సాగుతాయి. నాటకీయత మరీ ఎక్కువ లేకుండా బాగానే డీల్ చేశాడు. పతాక సన్నివేశాలు ప్రేక్షకులకు మంచి ఫీల్ ఇస్తాయి. సినిమా కొంచెం లెంగ్తీగా అనిపించడం.. నరేషన్ స్లో ఉండడం.. ద్వితీయార్ధంలో ఓ అరగంట సన్నివేశాలు కొంచెం గజిబిజిగా సాగడం తప్పితే '35: చిన్న కథ కాదు'లో పెద్ద కంప్లైంట్స్ ఏమీ కనిపించవు. వినోదానికి ఢోకా లేకుండానే పేరెంటింగ్.. టీచింగ్ విషయంలో పాఠాలు ఆలోచన రేకెత్తించే మంచి విషయాలు ఇందులో ఉన్నాయి. అర్థవంతమైన ఓ మంచి సినిమాను చూసిన ఫీలింగ్ తో బయటికి వస్తాం. ఇలాంటి సినిమాలకు చేయూతనందిస్తే.. తెరపై మరిన్ని మంచి కథలు చూడ్డానికి అవకాశముంటుంది.

**నటీనటులు:**

మంచి కథ.. పాత్రలు రాసుకుంటే.. అందుకు తగ్గ నటీనటులను ఎంచుకుంటే ఇక పెర్ఫామెన్సుల విషయంలో ఢోకా ఏముంటుంది? చాన్నాళ్ల తర్వాత తెలుగు తెరపై మెరిసిన నివేథా థామస్ తన కెరీర్లో గుర్తుండిపోయే పాత్రను చేసింది. సరస్వతిగా తన అభినయం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆమెను తెలుగు సినిమా సరిగా వాడుకోలేకపోతోందే అనిపించేలా ఆమె ఆ పాత్రను పండించింది. మధ్య తరగతి ఇల్లాలి పాత్రలో సులువుగా ఒదిగిపోవడమే కాదు.. చిత్తూరు యాసలో సొంతంగా చక్కగా డైలాగులు చెప్పి మెప్పించింది నివేథా. కొన్ని చోట్ల తన నటన కన్నీళ్లు తెప్పిస్తుంది. ఆమె భర్త పాత్రలో విశ్వదేవ్ కూడా బాగానే ఒదిగిపోయాడు. తన పాత్ర పరిధి తక్కువే అయినా.. ఉన్నంతలో చక్కగా నటించాడు. ఇక కథకు మూలమైన అరుణ్ అనే చిన్న పిల్లాడి పాత్రలో నటించిన అరుణ్ దేవ్ కూడా భలే చేశాడు. 'తారే జమీన్ పర్'లో పిల్లాడిని గుర్తుకు తెచ్చేలా ఇన్నోసెంట్ లుక్స్ తో అరుణ్ ఆకట్టుకున్నాడు. అమాయకత్వం ఉట్టిపడేలా సాగిన తన హావభావాలు ముచ్చటగొలుపుతాయి. ప్రియదర్శి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో రాణించాడు. తన నటన సహజంగా సాగింది. ఇగోయిస్టిక్ టీచర్ పాత్రలో కొలిచినట్లు నటించాడు ప్రియదర్శి. భాగ్యరాజ్ ప్రిన్సిపల్ పాత్రకు సరిపోయాడు. రేవతి పాత్ర చిన్నదే అయినా ఎఫెక్టివ్ గా అనిపిస్తుంది. ఆమె నటన కూడా బాగుంది. సహాయ పాత్రలో కృష్ణతేజ కూడా ఓకే. కిరణ్మయి పాత్రలో చేసిన చిన్న పాప.. లీడ్ రోల్ చేసిన అబ్బాయి తమ్ముడు.. తన క్లాస్మేట్స్ గా చేసిన పిల్లలతోనూ దర్శకుడు బాగా చేయించాడు.

**సాంకేతిక వర్గం:**

వివేక్ సాగర్ తన పాటలు.. నేపథ్య సంగీతంతో సినిమాలోని ఆహ్లాదాన్ని ఇంకా పెంచాడు. పాటలు చార్ట్ బస్టర్స్ కావు కానీ.. సందర్భానుసారంగా సాగిపోతూ ప్లెజెంట్ ఫీల్ ఇస్తాయి. నేపథ్య సంగీతం కూడా అలాగే సాగింది. నికేత్ బొమ్మిరెడ్డి ఛాయాగ్రహణం నీట్ గా సాగింది. నిర్మాణ విలువల్లో కొన్ని పరిమితులు కనిపించినా.. కంటెంట్ ప్రధానంగా సాగిన సినిమా కావడంతో అది పెద్ద ఇబ్బందిలా అనిపించదు. ఇలాంటి కథకు మద్దతునిచ్చిన నిర్మాతలు అభినందనీయులు. ఇక నందకిశోర్ యేమాని తొలి చిత్రంతోనే రచయితగా.. దర్శకుడిగా అభిరుచిని చాటుకున్నాడు. శైలి పరంగా 'నైంటీస్ మిడిల్ క్లాస్'తో పరిచయమైన ఆదిత్య హాసన్ సరసన నిలిచే దర్శకుడు నందకిశోర్. అతను ఎంచుకున్న కథ చిన్నదైనా.. దాన్ని ఆద్యంతం మంచి ఫీల్ తో.. చక్కటి స్క్రీన్ ప్లే.. డైలాగులతో ఆసక్తి సన్నగిల్లకుండా చూశాడు. తన నరేషన్ కొంత స్లో.. ద్వితీయార్థంలో కాసేపు కథ పక్కదోవ పట్టినట్లు అనిపించడం మినహాయిస్తే నందకిశోర్ పనితనానికి వంకలు పెట్టడానికేమీ లేదు.

**చివరగా:** 35.. చిన్న కథలో పెద్ద అర్థం

మనీషా కంద్కూర్

